# Virtual Meeting between EAM and Finance Minister of Sri Lanka H.E. Basil Rajapaksa

January 15, 2022

# ఈఏఎం మరియు శ్రీ లంక ఆర్థిక మంత్రి గౌరవనీయ బాసిల్ రాజపక్స మధ్య వర్చువల్ సమావేశం

జనవరి **15, 2022**

**1.** విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్, శ్రీలంక ఆర్థిక మంత్రి గౌరవనీయ బాసిల్ రాజపక్సతో **2022** జనవరి**15**న వర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో శ్రీ రాజపక్స భారత్ పర్యటనకు కొనసాగింపుగా ఈ భేటీ చోటుచేసుకుంది.

**2. 2022** కొత్త ఏడాది అలాగే భారత్ మరియు శ్రీలంక రెండు దేశాల్లో జరుపుకునే పొంగల్ పండుగ సందర్భంగా ఈఏఎం తన తరఫున ఇంకా భారత ప్రభుత్వం మరియు ప్రజల తరఫున శ్రీలంక ఆర్థిక మంత్రి అలాగే ప్రభుత్వం ఇంకా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**3.** భారత్ ఎల్లప్పుడూ శ్రీలంకకు దన్నుగా నిలుస్తూ వస్తోందని, అలాగే కోవిడ్**-19** మహమ్మారి కారణంగా తలెత్తిన ఆర్థిక మరియు ఇతరత్రా సవాళ్లను అధిగమించడంలో శ్రీలంకకు సాధ్యమైన అన్నివిధాలుగా సహాయాన్ని కొనసాగిస్తుందని డా. జైశంకర్ తెలిపారు. సన్నిహిత మిత్రులుగా అలాగే సముద్ర (మారిటైమ్) పొరుగు దేశాలుగా, భారత్ మరియు శ్రీలంక రెండు కూడా సన్నిహిత ఆర్థికపరమైన అంతర్గత అనుసంధానాలతో ఒకరికొకరు ప్రయోజనం పొందగలవని చెప్పారు.

**4.** సార్క్ కరెన్సీ మార్పిడి సదుపాయం కింద శ్రీలంకకు **400** మిలియన్ డాలర్లను అందించడం అలాగే రెండు నెలల పాటు **515.2** మిలియన్ డాలర్ల ఏ.సీ.యూ. సెటిల్మెంట్‌ను వాయిదా వేయడం అనేవి శ్రీలంకకు సహాయపడతాయని ఇరువురు మంత్రులు పేర్కొన్నారు.

**5.** భారత్ నుండి ఆహార ధాన్యాలు, అత్యవసర వస్తువులు ఇంకా ఔషధాలను దిగుమతి చేయకోవడానికి **1** బిలియన్ డాలర్లను అలాగే ఇంధన దిగుమతి కోసం **500** మిలియన్ డాలర్ల రుణ సదుపాయాన్ని కల్పించడంలో నెలకొన్న పురోగతిని ఇరువురు మంత్రులు సమీక్షించారు.

**6.** శ్రీలంకకు దీర్ఘకాలంగా భారత్ అందిస్తున్న సహకారాన్ని శ్రీ రాజపక్స గుర్తుచేసుకున్నారు అలాగే సహాయానికి సంబంధించిన చర్యలను మనస్ఫూర్తిగా కొనియాడారు. శ్రీలంకలో పోర్టులు, మౌలిక సదుపాయాలు, ఇంధనం, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ అలాగే తయారీతో సహా అనేక ప్రధానమైన రంగాల్లో భారతీయ పెట్టుబడులను ఆయన స్వాగతించారు. ఈ నేపథ్యంలో, ట్రింకోమలీ చమురు ట్యాంకుల క్షేత్రాలను ఉమ్మడిగా ఆధునికీకరించడానికి శ్రీలంక ప్రభుత్వం ఇటీవల చేపట్టిన చర్యలు శ్రీలంక ఇంధన భద్రతకు భరోసానివ్వడంతో పాటు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఇరుమరు మంత్రులు పేర్కొన్నారు.

**7.** శ్రీలంకలో భారతీయ మత్స్యకారుల నిర్బంధానికి సంబంధించిన సమస్యను ఈఏఎం ప్రస్తావించారు. నిర్బంధించబడిన మత్స్యకారులను మానవతతా దృక్పథంతో సాధ్యమైనంత త్వరగా విడుదల చేసేలా చూడాలని శ్రీలంక ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

**8.** ఉమ్మడి ప్రగతి మరియు శ్రేయస్సు కోసం దీర్ఘకాలిక ఆర్థిక భాగస్వామ్యం దిశగా పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక సహకారానికి మార్గనిర్దేశం చేసేందుకు సన్నిహితంగా వ్యవహరించడానికి ఇరుమరు మంత్రులు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**జనవరి 15, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.